# ఆంధ్రప్రదేశ్ - 2009 లోక్ సభ

## ఎన్నికలు – విశ్లేషణ

## ఎ.డి.ఆర్. నివేదిక

# విలువైన సహకారానికి వినమ్ర సుమాంజలి / కృతజ్ఞతలు

ఈ నివేదిక ఇంత సమగ్రంగా వెలువడడానికి ఈ రాష్ట్రానికి చెందిన ఎందరో స్వచ్ఛంద సహాయకులు, సంఘాలు, సంస్థలు తమ ఇతోధిక సహకారాన్ని అందించాయి. ADR మరియు NEW సమాఖ్య, ఈ క్రింద పేర్కొన్న విశిష్ట వ్యక్తులకు, సంస్థలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తోంది.

- శ్రీ అజయ్ గాంధీ, మంథన్ ఫౌండేషన్
- శ్రీ రాజేంద్ర ప్రసాద్, ఎం. వీ. ఫౌండేషన్
- శ్రీ ఉమేష్ వర్మ, యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ. క్యాంపెయిన్, ఆ. ప్ర.
- శ్రీ బి. ఆర్ . కె. రాజు, నేషనల్ అలయెన్స్ ఫర్ పీపుల్స్ మూవ్ మెంట్, ఆ. ప్ర. చాప్టర్
- శ్రీ పి. ఎస్. అజయ్ కుమార్, వ్యవసాయ వృత్తిదారుల సంఘము
- శ్రీ ముజీబ్ ఖాన్, భూమి
- శ్రీ ఎస్. భుజంగ రావు, స్పేస్, విశాఖపట్నం
- ఫోరం ఫర్ బెటర్ విశాఖ
- శ్రీ సురేష్ దీపాల, ఎయిడ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్
- శ్రీ కె. రాజేంద్ర, కడలి నెట్ వర్క్, కోస్తాంధ్ర
- శ్రీ ఎస్. వి. ఆర్. వి. ప్రసాద్, ASDS
- శ్రీ డి. రోషణ్ కుమార్, SEEDS, గుంటూరు
- శ్రీ భాస్కర్, SIRI, గుంటూరు
- శ్రీ ఎల్. బాలాజి, చేతన సొసైటీ, హైదరాబాద్
- శ్రీ వెంకట్ రెడ్డి, IDO, నల్గొండ
- శ్రీ జె. ఎ. చౌదరి, LETS VOTE
- ARTS, శ్రీకాకుళం
- ADDF
- అనంత పర్యావరణ పరిరక్షణ సమితి, అనంతపూరు

ఎన్నికల నిఘా సంస్థ లో భాగమైన ప్రతి ఒక్కరికీ ఈ సంచిక అంకితం చేయబడుతోంది.

## విషయ సూచిక


ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పరిశీలన - 2009 లోక్ సభ ఎన్నికలు ........ 4
ఓటింగ్ పద్ధతి, విజేతల/ విజయపు సరళి ........ 7
అభ్యర్థులు – పార్లమెంటు సభ్యులు ........ 9
వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారిత విశ్లేషణ ........ 10
లోక్ సభ 2004, 2009 - రాజకీయ పక్షాల ఆధారిత నేర చరితుల తులన ........ 12
వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారంగా అభ్యర్థుల వివరాలు ........ 13
వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారంగా పార్లమెంటు సభ్యుల వివరాలు ........ 16
రాజకీయ పక్షాల పరంగా సభ్యులు – వాయిదాలో ఉన్న కేసుల విశ్లేషణ ........ 18
రాజకీయ పక్షాల పరంగా కోటీశ్వర సభ్యుల వివరాలు ........ 20
అత్యధిక ఆస్థులు కలిగి ఉన్న మొదటి 20 మంది సభ్యుల వివరాలు ........ 21
అభ్యర్థుల ఆస్థుల ఆధారిత విశ్లేషణ ........ 21
కోటీశ్వరులైన అభ్యర్థుల వివరాలు ........ 25
సభ్యుల ఆస్థుల ఆధారిత విశ్లేషణ ........ 26
ఆస్థులు – విజయావకాశాలు ........ 27
రాజకీయ పక్షాల వారీగా కోటీశ్వర సభ్యుల వివరాలు ........ 28
నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఆస్థుల విలువ – విజయావకాశాలు ........ 31
కోటీశ్వరులైన సభ్యులు – పాన్ కార్డు సమర్పించని వారు ........ 33
పార్లమెంటు సభ్యులలో అత్యంత ధనవంతుల జాబితా ........ 34
2009 లోక్ సభ ఎన్నికలలో మహిళా ప్రాతినిధ్యం ........ 36
2009 లోక్ సభ - ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల క్రిమినల్ కేసుల వివరాలు ........ 38

# ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పరిశీలన - 2009 లోక్ సభ ఎన్నికలు

2009 లోక్ సభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ లో రెండు దఫాలుగా, ఏప్రియల్ 16, ఏప్రియల్ 23 తేదీలలో జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి, రాజకీయాలు నేరమయమైన తీరు, ధన బలం, స్త్రీ, పురుష ప్రాతినిధ్యం/అభ్యర్థిత్వం వంటి అంశాల మీద, భారత ఎన్నికల సంఘం అందచేసిన వివరాలు, అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ లు పరిశీలించి, విశ్లేషణాత్మక నివేదిక రూపొందించడం జరిగింది.

2004 ఎన్నికలలో 24 గా ఉన్న పార్టీల సంఖ్య 2009 ఎన్నికల నాటికి 43 కి చేరింది. ఈ సంఖ్య ఐదేళ్ళకు 79 శాతం పెరుగుదలని సూచిస్తోంది.

అదే విధంగా లోక్ సభకు పోటీ చేయడానికి ఉత్సుకత చూపే ఆశావహులు 104 శాతం పెరిగారు. 2004 లో 279 అభ్యర్థులు పోటీ చేయగా, 2009 లో ఏకంగా 569 ఎగువసభ లో ప్రవేశానికి తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.

**<u>సభ్యుల, అభ్యర్థుల సంక్షిప్త సమీక్ష</u>**

- జాతీయ ఎన్నికల పరిశీలనా సంస్థ యొక్క ఆంధ్రప్రదేశ్ విభాగం, 569 అఫిడవిట్ లలో 534 అభ్యర్థుల వివరాలను కూలంకషంగా విశ్లేషించింది.

- ఈ జాబితాలో 60 మంది (11 శాతం) తమపై ఆయా న్యాయస్థానాలలో క్రిమినల్ వ్యాజ్యాలు నడుస్తున్నట్టు వారి అఫిడవిట్ లలో పేర్కొన్నారు. ఈ సమాచారం ఆధారంగా కాంగ్రెస్ 24 (42-10) శాతం, తెరాస (9-3) 33 శాతం, తెదేపా (31-9) 29 శాతం నేరచరితులకు ఎన్నికల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశమిచ్చినట్టు తెలుస్తోంది.

- 2004 లో, ఆరు ప్రధాన పార్టీల (కాంగ్రెస్, భాజపా, తెదేపా, తెరాస, ఎం ఐ ఎం, బి ఎస్ పి) నేరచరితుల నిష్పత్తి 119:7 తో 6 శాతం ఉంటే, 2009 లో 159:29 తో 18 శాతానికి పెరిగింది.

- 2009 ఎన్నికల్లో లోక్ సభకి పోటీ చేసిన 569 అభ్యర్థులలో 534 మందిని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిఘా సంస్థ విశ్లేషించింది.

- ఈ 534 మంది అభ్యర్థులలో, 60 మంది (11 శాతం) నేర చరితులుగా ముద్రపడిన వారు, నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు. కాంగ్రెస్ కు గల 42 మంది అభ్యర్థులలో 10 మంది (24 శాతం ) క్రిమినల్ కేసులలో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు. తెరాస ప్రాతినిధ్యం 33 శాతం (తొమ్మిదింట మూడొంతుల మంది), తె.దే.పా. ప్రాతినిధ్యం 29 శాతం (31 కి గాను 9 మంది).

- ఆరు ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థుల సంఖ్య 159. వీరిలో 29 మంది (18 శాతం) మీద క్రిమినల్ కేసులు విచారణలో ఉన్నాయి. 2004 ఎన్నికలతో పోలిస్తే, ఈ సంఖ్య 119. వీరిలో 7 మంది (6 శాతం) మీద క్రిమినల్ కేసులు విచారణలో ఉన్నాయి.

- భారతీయ శిక్షా స్మృతి ప్రకారం అత్యంత హేయమైన నేరాలుగా పరిగణించే తీవ్రమైన కేసుల్లో (హత్య, హత్యాప్రయత్నం, అపహరణ, దోపిడి మొదలైనవి) 41 మంది నిందితులుగా ఉన్నారు.

- తెదేపా, ప్రరాపా సభ్యులు హత్య, హత్యాప్రయత్నం కేసుల్లో నిందితులుగా పేర్కొనబడ్డారు.

- 3 లేదా అంతకన్నా ఎక్కువ మంది అభ్యర్థులు నిందితులుగా ఉన్న, అత్యంత ప్రమాదకర నియోజకవర్గాలుగా 9 ప్రాంతాలు గుర్తించబడ్డాయి. కడప, నంద్యాల మరియు హైదరాబాదు నియోజకవర్గాల్లో 5 మంది అభ్యర్థులు తీవ్రమైన అంశాల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.

- 534 మంది అభ్యర్థులలో 122 మంది (23 శాతం) కోటీశ్వరులు

- 61 మంది తమకు యే ఆస్థులు లేవని ఎన్నికల సంఘానికి వెల్లడించారు

- 114 మంది 5 లక్షలకి మించి ఋణాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు

- ప్రధాన రాజకీయ పక్షాలలో, అభ్యర్ధి సగటు ఆస్థి విలువ, కాంగ్రెస్ – 16 కోట్లు, తెదేపా 12 కోట్లు, తెరాస 5 కోట్లు

- 58 శాతం (534 కి గాను 309 మంది) పాన్ కార్డు వివరాలు తెలియచేయలేదు

- 530 మంది పురుషులు పోటీ చేయగా, కేవలం 39 మంది మహిళలకే ఆ అవకాశం దొరికింది. మహిళా ప్రతినిధ్యం కేవలం 7 శాతం మాత్రమే.

- 264 మంది (49 శాతం) పట్టభద్రులు లేదా అంతకన్నా ఉన్నత విద్యను అభ్యసించిన వారు.
- ఏ రాజకీయ పక్షము కూడా కనీసం 50 శాతం ఓట్లని సంపాదించలేకపోయింది. అత్యధికంగా కాంగ్రెస్ 39 శాతం ఓట్లని పొందగా, తెదేపా 25 శాతం, ప్రరాపా 11 శాతం పొందాయి. అయితే ప్రరాపా ఓట్లను సీట్లుగా మార్చుకోవడంలో విఫలమైంది.

**<u>పార్లమెంటు సభ్యుల సమీక్ష</u>**

- అత్యంత హేయమైన నేరాల్లో నిందితులుగా పేర్కొనబడిన 10 మందిలో, కేవలం ఇద్దరు మాత్రమే గెలవగలిగారు. మిగిలిన 8 మంది ఓటర్ల చేత తిరస్కరించబడ్డారు.
- 2004 లోక్ సభలో నేరచరితుల ప్రాతినిధ్యం పది శాతం (నలుగురు) ఉండగా, 2009 లో, 11 మందితో అది 26 శాతానికి పెరిగింది.
- తీవ్రమైన కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న 11 మంది పార్లమెంటు సభ్యులలో ముగ్గురి అత్యంత నీచమైన కేసుల్లో నిందితులు. అదే 2004 లోక్ సభలో కేవలం ఒక్క సభ్యుని మీద మాత్రమే అలాంటి కేసు నమోదు కాబడింది.
- భారత్ వెలిగిపోతోంది – లోక్ సభ ప్రాంగణంలో... అనడానికి ఉదాహరణగా, 2004 లో 22 గా ఉన్న కోటీశ్వర సభ్యుల సంఖ్య, 2009 లో 32 కి పెరిగింది.
- ప్రధాన రాజకీయ పక్షాలలో, చట్ట సభకు ఎంపికైన సభ్యుల సగటు ఆస్థి విలువ, తెదేపా 29 కోట్లు, తెరాస 14 కోట్లు, కాంగ్రెస్ – 13 కోట్లు.
- ఆంధ్రపదేశ్ నుంచి లోక్ సభకి ప్రాతినిధ్యం వహించే సభ్యుల సగటు ఆస్థి విలువ 15.85 కోట్లు
- 42 మంది పార్లమెంటు సభ్యులకు గాను ముగ్గురు తమ పాన్ కార్డు వివరాలు తెలియచేయలేదు
- లోక్ సభకు పోటీ చేసిన 39 మంది మహిళా అభ్యర్థులలో కేవలం ఐదుగురు మాత్రమే పార్లమెంటులో అడుగిడగలిగారు. 34 మంది మహిళలు తమకు అంది వచ్చిన అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోలేకపోయారు.


# ఓటింగ్ పద్ధతి, విజేతల/ విజయపు సరళి

**ప్రధాన రాజకీయ పక్షాలకి దక్కిన ఓట్ల శాతం**

నాలుగు ప్రధాన రాజకీయ పక్షాలకి పోలైన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే ఎవరికీ 50 శాతం కూడా దక్కలేదని తేటతెల్లంగా తెలుస్తోంది. రాష్ట్రం లో పోలింగ్ శాతం 73. కాంగ్రెస్ కు 39 శాతం ఓట్లు పోలవ్వగా వారిలో నమోదు కాబడిన ఓటర్ల శాతం 28 మాత్రమే. తెదేపా కేవలం 25 శాతం ఓట్లు మాత్రమే పొందగలిగింది. ఇందులో 18 శాతం మాత్రమే నమోదు కాబడిన ఓటర్లు. ఆంధ్రప్రదేశ్ లో ఓటర్ల సంఖ్య 5,78,97,187 కాగా పోలైన ఓట్ల సంఖ్య 4,20,46,920.

దిగువ పట్టికలో వివరాలు విపులంగా విశదీకరించబడినవి:


| రాజకీయ పక్షం | పోలైన ఓట్లు | పోలైన ఓట్ల శాతం | నమోదు కాబడిన ఓటరుల శాతం |
|---|---|---|---|
| భారత జాతీయ కాంగ్రెస్ | 1,63,77,782 | 39 | 28 |
| తె.దే.పా. | 1,04,81,348 | 25 | 18 |
| ప్ర.రా.పా. | 65,90,026 | 16 | 11 |
| తె.రా.స. | 25,82,326 | 6 | 4 |
| భాజపా | 15,77,499 | 4 | 3 |
| బహుజన సమాజ్ పార్టీ | 3,84,614 | 1 | 1 |
| ఇతరులు | 40,53,325 | 10 | 7 |


% of votes cast
40%
35%
30%
25%
20%
15%
10%
5%
0
39%
25%
16%
6%
4%
1%
10%
INC
TDP
PRAP
TRS
BJP
BSP
Others
% of vote cast

# అభ్యర్ధులు – పార్లమెంటు సభ్యులు

ఆంధ్రప్రదేశ్ లో 42 పార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి. వీరిలో కాంగ్రెస్ వారు 33 మంది, తెదేపా వారు ఆరుగురు, తెరాస వారు ఇద్దరు. రాజకీయ పక్షాల వారీగా పోటీ చేసిన అభ్యర్ధుల సంఖ్య, గెలిచిన సభ్యుల సంఖ్య విపులంగా దిగువ పట్టికలో ఉన్నాయి.

| రాజకీయ పక్షం | అభ్యర్ధులు | పార్లమెంటు సభ్యులు |
|---|---|---|
| కాంగ్రెస్ | 42 | 33 |
| భాజపా | 41 | 0 |
| ప్ర.రా.పా. | 40 | 0 |
| బహుజన సమాజ్ పార్టీ | 40 | 0 |
| తె.దే.పా. | 31 | 6 |
| తె.రా.స. | 9 | 2 |
| అ.ఐ.ఎం.ఐ.ఎం. | 1 | 1 |




# వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారిత విశ్లేషణ


**క్రిమినల్ కేసులు వాయిదాలో ఉన్న అభ్యర్థుల విశ్లేషణ**

534 మంది అభ్యర్థుల అఫిడవిట్ లని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పరిశీలనా సంస్థ విశ్లేషించింది. వీరిలో 60 మంది మీద (11 శాతం ) క్రిమినల్ కేసులు పెండింగ్ లో ఉండగా, అందులో 22 మంది తీవ్రమైన కేసుల్లో (హత్య, హత్యాప్రయత్నం, అపహరణ, దోపిడి మొదలైనవి) నేరారోపణ ఉన్నవారు.

**రాజకీయ పక్షాల వారీగా అభ్యర్థుల నేర పర్వం**

ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్ సభ కి పోటీ చేసిన అభ్యర్థుల్లో, 60 మంది నేర చరితులుగా ముద్రపడిన వారు, నేరారోపణ లు ఎదుర్కొంటున్న వారు. కాంగ్రెస్ కు గల 42 మంది అభ్యర్థులలో 10 మంది (24 శాతం ) క్రిమినల్ కేసులలో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు. తె.రా.స. ప్రాతినిధ్యం 33 శాతం (తొమ్మిదింట మూడొంతుల మంది), తె.దే.పా. ప్రాతినిధ్యం 29 శాతం (31 కి గాను 9 మంది).

| రాజకీయ పక్షం | విశ్లేషించబడిన అభ్యర్థుల సంఖ్య | క్రిమినల్ కేసులలో నేరారోపణ లు ఎదుర్కొంటున్న వారు | | తీవ్రమైన క్రిమినల్ కేసులు వాయిదాలో ఉన్నవారు | |
|---|---|---|---|---|---|
| | | సంఖ్య | శాతం | సంఖ్య | శాతం |
| భారత జాతీయ కాంగ్రెస్ | 42 | 10 | 24% | 2 | 5% |
| భాజపా | 38 | 3 | 8% | 1 | 3% |
| ప్ర.రా.పా. | 37 | 5 | 14% | 3 | 8% |
| బహుజన సమాజ్ పార్టీ | 38 | 3 | 8% | 0 | 0% |
| తె.దే.పా. | 31 | 9 | 29% | 3 | 10% |
| తె.రా.స. | 9 | 3 | 33% | 0 | 0% |
| ఎ. ఐ. ఎం. ఐ. ఎం. | 1 | 1 | 100% | 1 | 100% |
| స్వతంత్రులు | 203 | 13 | 6% | 5 | 2% |
| ఇతరులు | 135 | 13 | 10% | 7 | 5% |
| మొత్తము | 534 | 60 | 11% | 22 | 4% |



# లోక్ సభ 2004, 2009 - రాజకీయ పక్షాల ఆధారిత నేర చరితుల తులన

2009 లోక్ సభలో, ఆరు ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్ధులలో, నేర చరితుల ప్రాతినిధ్యాన్ని 2004 లోక్ సభతో పోల్చి చూడగా, రాజకీయాల్లో నేరస్థుల, నేరాల సంఖ్య పెరిగినట్టు స్పష్టంగా తెలుస్తోంది.

**పట్టిక: లోక్ సభ 2004 - లోక్ సభ 2009 (క్రిమినల్ అభ్యర్ధులు ) తులన**

| రాజకీయ పక్షం | లోక్ సభ 2004 | | | లోక్ సభ 2009 | | |
|---|---|---|---|---|---|---|
| | విశ్లేషించబడిన అభ్యర్ధుల సంఖ్య | క్రిమినల్ కేసులలో నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు | | విశ్లేషించబడిన అభ్యర్ధుల సంఖ్య | క్రిమినల్ కేసులలో నేరారోపణ లు ఎదుర్కొంటున్నవారు | |
| | | సంఖ్య | శాతం | | సంఖ్య | శాతం |
| భారత జాతీయ కాంగ్రెస్ | 34 | 3 | 9% | 42 | 10 | 24% |
| భాజపా | 9 | 0 | 0% | 38 | 3 | 8% |
| బహుజన సమాజ్ పార్టీ | 20 | 1 | 5% | 38 | 3 | 8% |
| తె.దే.పా. | 32 | 2 | 6% | 31 | 9 | 29% |
| తె.రా.స. | 22 | 1 | 5% | 9 | 3 | 33% |
| అ.ఐ.ఎం.ఐ.ఎం. | 2 | 0 | 0% | 1 | 1 | 100% |
| మొత్తము | 119 | 7 | 6% | 159 | 29 | 18% |

# వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారంగా అభ్యర్థుల వివరాలు

ఈ దిగువ పట్టికలో తీవ్రమైన, నీచమైన కేసుల్లో నిందితులుగా రికార్డుల్లో పేర్కొనబడిన పది మంది అభ్యర్థుల వివరాలు ఇవ్వబడ్డాయి. వీరిలో ఇద్దరు గెలవగలిగినా, మిగిలిన 8 మంది ఓటమి పాలయ్యారు.

| వ.సం. | పేరు | నియోజకవర్గం | రాజకీయ పక్షం | తీవ్రమైన ఆరోపణల సంఖ్య | మొత్తము కేసులు | ఆరోపణల వివరాలు | విజేతలు/ పరాజితులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అసదుద్దీన్ ఒవైసీ | హైదరాబాద్ | అ.ఐ.ఎం. ఐ.ఎం. | 5 | 4 | ఇతర మతాల వారిని కించపరచడం, వివిధ వర్గాల మధ్య శతృత్వం సృష్టించడం మొదలైన 4 ఆరోపణలు. ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - 1 ఆరోపణ. | గెలుపు/ గెలిచారు |
| 2 | అల్లు అరవింద్ | అనకాపల్లి | ప్ర.రా.పా. | 4 | 1 | మోసం - 1 ఆరోపణ; ఫోర్జరీ - 3 ఆరోపణలు | ఓటమి/ఓడారు |

| వ.సం. | పేరు | నియోజకవర్గం | రాజకీయ పక్షం | తీవ్రమైన ఆరోపణల సంఖ్య | మొత్తము కేసులు | ఆరోపణల వివరాలు | విజేతలు/ పరాజితులు |
|---|---|---|---|---|---|---|---|
| 3 | డి.ఎ. శ్రీనివాస్ | రాజంపేట | ప్ర.రా.పా. | 4 | 1 | ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - 2 ఆరోపణలు. హత్యకు సంబంధించి 2 ఆరోపణలు. | ఓటమి/ఓడారు |
| 4 | బుగత బంగార్రావు | కాకినాడ | సి.పి.ఐ. ఎం.ఎల్. (ఎల్) | 3 | 7 | హత్యకి సంబంధించి ఒక ఆరోపణ; దొంగతనానికి సంబంధించి 2 ఆరోపణలు | ఓటమి/ ఓడారు |
| 5 | ఎస్. కిషోర్ కుమార్ రెడ్డి | కడప | జనతాదళ్ (ఎస్) | 3 | 3 | ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - 1 ఆరోపణ., మోసం - 2 ఆరోపణలు | ఓటమి/ ఓడారు |
| 6 | మేడా శ్రీనివాస్ | రాజమండ్రి | ఆర్.పి.సి.(ఎస్) | 2 | 7 | మోసం - 1 ఆరోపణ; దోపిడీ - 1 ఆరోపణ | ఓటమి/ ఓడారు |
| 7 | ఎం. శివ కుమార్ | జహీరాబాద్ | ప్ర.రా.పా. | 2 | 2 | హత్య - 1 ఆరోపణ, ఎన్నికలలో చట్ట విరుద్ధంగా డబ్బు పంపిణీ - 1 ఆరోపణ | ఓటమి/ ఓడారు |

| **వ.సం.** | **పేరు** | **నియోజకవర్గం** | **రాజకీయ పక్షం** | **తీవ్రమైన ఆరోపణల సంఖ్య** | **మొత్తము కేసులు** | **ఆరోపణల వివరాలు** | **విజేతలు/ పరాజితులు** |
|---|---|---|---|---|---|---|---|
| 8 | వేణుగోపాల్ రెడ్డి మోదుగుల | నరసరావుపేట | తె.దే.పా. | 2 | 2 | హత్యకి సంబంధించి ఒక ఆరోపణ; ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - ఒక ఆరోపణ; | గెలుపు/ గెలిచారు |
| 9 | కె. సాయినాథ్ శర్మ | కడప | ఆర్.డి.హెచ్.పి. | 2 | 2 | మోసం - 2 ఆరోపణలు | ఓటమి/ ఓడారు |
| 10 | వై. రమేష్ రెడ్డి | కడప | స్వతంత్రులు | 2 | 1 | హత్యకి సంబంధించి ఒక ఆరోపణ; ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - ఒక ఆరోపణ; | ఓటమి/ ఓడారు |

# వాయిదాలో ఉన్న క్రిమినల్ కేసుల ఆధారంగా పార్లమెంటు సభ్యుల వివరాలు

ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్ సభ (2009) కి ఎన్నికైన 42 మంది సభ్యులలో, 11 మంది మీద క్రిమినల్ కేసులు విచారణలో ఉన్నాయి. వీరిలో ముగ్గురి మీద అత్యంత తీవ్రమైన నిందారోపణలు ఉన్నాయి. అదే 2004 లోక్ సభలో కేవలం ఒక్క సభ్యుడు మాత్రమే తీవ్రమైన కేసులో విచారణ ఎదుర్కొన్నాడు.

| | **లోక్ సభ 2004** | **లోక్ సభ 2009** | **వృద్ధి** | **వృద్ధి శాతం** |
|---|---|---|---|---|
| క్రిమినల్ కేసుల విచారణలో ఉన్న పార్లమెంటు సభ్యులు | 4 | 11 | 7 | 175% |
| విచారణలో ఉన్న క్రిమినల్ కేసులు | 6 | 20 | 14 | 233% |
| తీవ్రమైన క్రిమినల్ కేసుల విచారణలో ఉన్న పార్లమెంటు సభ్యులు | 1 | 3 | 2 | 200% |
| మొత్తము serious IPC sections against పార్లమెంటు సభ్యులు | 1 | 8 | 7 | 700% |


20
15
10
5
0
4
11
6
20
1
3
1
8
MPs with pending criminal cases
Total pending criminal cases
MPs with pending serious criminal cases
Total serious IPC sections against MPs
Lok Sabha 2004
Lok Sabha 2009


## రాజకీయ పక్షాల పరంగా సభ్యులు – వాయిదాలో ఉన్న కేసుల విశ్లేషణ

క్రిమినల్ కేసులలో విచారణనెదు ర్కొంటున్న 11 మంది పార్లమెంటు సభ్యులలో, ఏడుగురు కాంగ్రెస్ కి చెందిన వారు. ఇద్దరు తెదేపా వారు, తెరాస, ఎ. ఐ. ఎం. ఐ. ఎం. ల నుంచి ఒక్కొక్కరు.

అభ్యర్థుల, సభ్యుల తులన ఈ దిగువ పట్టికలో ఇవ్వబడింది.

**Table: పార్లమెంటు సభ్యులు with pending క్రిమినల్ కేసులు- రాజకీయ పక్షం wise**

| **రాజకీయ పక్షం** | **విశ్లేషించబడిన అభ్యర్థులు** | **పార్లమెంటు సభ్యులు** | **క్రిమినల్ కేసుల విచారణలో ఉన్న పార్లమెంటు సభ్యులు** | | **తీవ్రమైన క్రిమినల్ కేసుల విచారణలో ఉన్న పార్లమెంటు సభ్యులు** | |
|---|---|---|---|---|---|---|
| | | | సంఖ్య | **శాతం** | సంఖ్య | **శాతం** |
| కాంగ్రెస్ | 42 | 33 | 7 | 21% | 1 | 3% |
| తె.దే.పా. | 31 | 6 | 2 | 33% | 1 | 17% |
| తె.రా.స. | 9 | 2 | 1 | 50% | 0 | 0% |
| అ.ఐ.ఎం.ఐ.ఎం. | 1 | 1 | 1 | 100% | 1 | 100% |


% of MPs with pending criminal cases
% of MPs with pending serious criminal cases
Percentage of MPs
100%
80%
60%
40%
20%
0
21%
3%
33%
17%
50%
0%
100%
100%
INC
TDP
TRS
AIMIM

# రాజకీయ పక్షాల పరంగా కోటీశ్వర సభ్యుల వివరాలు

ఈ దిగువ పట్టికలో, అత్యంత తీవ్రమైన కేసుల్లో విచారణనెదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ కి చెందిన ముగ్గురు సభ్యుల వివరాలు పొందుపరచబడినవి:

| వ.సం. | అభ్యర్థి | రాజకీయ పక్షం | నియోజక వర్గం | మొత్తము కేసులు | మొత్తము కేసులు | ఆరోపణల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | అసదుద్దీన్ ఒవైసీ | అ.ఐ.ఎం. ఐ.ఎం. | హైదరాబాద్ | 4 | 5 | ఇతర మతాల వారిని కించపరచడం, వివిధ వర్గాల మధ్య శత్రుత్వం సృష్టించడం మొదలైన 4 ఆరోపణలు. ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - 1 ఆరోపణ. |
| 2 | వేణుగోపాల్ రెడ్డి మోదుగుల | తె.దే.పా. | నరసరావుపేట | 2 | 2 | హత్యకి సంబంధించి ఒక ఆరోపణ; ఉద్దేశపూర్వకంగా మారణాయుధాలతో గాయపరచడం - ఒక ఆరోపణ; |
| 3 | బి. ఝాన్సీ | కాంగ్రెస్ | విజయనగరం | 1 | 1 | తప్పుడు వివరాలు వెల్లడింపు - 1 ఆరోపణ |


# అత్యధిక ఆస్థులు కలిగి ఉన్న మొదటి 20 మంది సభ్యుల వివరాలు

**అభ్యర్ధుల ఆస్థుల ఆధారిత విశ్లేషణ**

2009 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసిన 534 మంది అభ్యర్ధుల అఫిడవిట్ లని పరిశీలించగా 122 మంది కోటీశ్వరులు ఉన్నట్టుగా విశదమైనది. కాంగ్రెస్ అభ్యర్ధులలో 79 శతం మంది కోటీశ్వరులే.

**పట్టిక: కోటీశ్వర అభ్యర్ధులు – రాజకీయ పక్ష ఆధారిత తులన**

| రాజకీయ పక్షం | విశ్లేషించబడిన అభ్యర్ధులు | కోటీశ్వర అభ్యర్ధుల సంఖ్య | కోటీశ్వర అభ్యర్ధుల శాతం |
|---|---|---|---|
| కాంగ్రెస్ | 42 | 33 | 79% |
| తె.దే.పా. | 31 | 22 | 71% |
| ప్ర.రా.పా. | 37 | 21 | 57% |
| భాజపా | 38 | 15 | 39% |
| తె.రా.స. | 9 | 7 | 78% |
| స్వతంత్రులు | 203 | 7 | 3% |
| ఇతరులు | 174 | 17 | 10% |
| **మొత్తము** | **534** | **122** | **23%** |



250
200
150
100
50
0
Count of candidates
42
33
31
22
37
21
38
15
9
7
203
7
175
17
INC
TDP
PRAP
BJP
TRS
IND
Others
Party
Total Candidates
Crorepati candidates

# రాజకీయ పక్షాల వారీగా అభ్యర్థుల సగటు ఆస్థి విలువ

ఆస్థులలో, కాంగ్రెస్ అభ్యర్థుల సగటు 16 కోట్లు కాగా, తెదేపా ది 12 కోట్లు. సవివరమైన తులన దిగువ పట్టికలో ఇవ్వబడినది.

**పట్టిక: రాజకీయ పక్షాల వారీగా అభ్యర్థుల ఆస్థుల సగటు**

| రాజకీయ పక్షం | సగటు ఆస్థి విలువ | విశ్లేషించబడిన అభ్యర్థులు |
|---|---|---|
| కాంగ్రెస్ | రూ!!లు 16,75,44,511 ~ 16 కోట్లు+ | 42 |
| భాజపా | రూ!!లు 1,75,18,096 ~ 1 కోట్లు+ | 38 |
| ప్ర.రా.పా. | రూ!!లు 7,01,53,622 ~ 7 కోట్లు+ | 37 |
| బహుజన సమాజ్ పార్టీ | రూ!!లు 41,41,894 ~ 41 లక్షలు+ | 38 |
| తె.దే.పా. | రూ!!లు 12,36,62,700 ~ 12 కోట్లు+ | 31 |
| తె.రా.స. | రూ!!లు 5,08,51,817 ~ 5 కోట్లు+ | 9 |
| అ.ఐ.ఎం.ఐ.ఎం. | రూ!!లు 93,02,233 ~ 93 లక్షలు+ | 1 |
| స్వతంత్రులు | రూ!!లు 20,40,895 ~ 20 లక్షలు+ | 203 |
| ఇతరులు | రూ!!లు 83,98,905 ~ 83 లక్షలు | 136 |


Average assets (in lakhs)
2000
1500
1000
500
0
1675
175
701
41
1236
508
93
20
83
INC
BJP
PRAP
BSP
TDP
TRS
AIMIM
IND
Others

# కోటీశ్వరులైన అభ్యర్థుల వివరాలు

2009 లోక్ సభకు ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ చేసిన అభ్యర్థులలో అత్యంత కోటీశ్వరులైన 20 మంది వివరాలు ఈ దిగువ పట్టికలో పొందుపరచబడినవి. వీరిలో 8 మంది తాము పోటీ చేసిన నియోజకవర్గం తరపున పార్లమెంటులో ప్రాతినిధ్యం పొందగలిగారు.


| వ.సం. | పేరు | నియోజకవర్గం | రాజకీయ పక్షం | వయసు | చరాస్థులు (రూ!!లు) | స్థిరాస్థులు (రూ!!లు) | ఆస్థులు (రూ!!లు) | పాస్ కార్డు | విజేతలు/ పరాజితులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | నామా నాగేశ్వరరావు | ఖమ్మం | తె.దే.పా. | 50 | 1,41,28,66,278 | 32,46,41,855 | 1,73,75,08,133 173 కోట్లు+ | ఇచ్చారు | గెలుపు/ గెలిచారు |
| 2 | ఎల్. రాజగోపాల్ | విజయవాడ | కాంగ్రెస్ | 45 | 96,81,52,574 | 25,48,12,335 | 1,22,29,64,909 122 కోట్లు+ | ఇచ్చారు | గెలుపు/ గెలిచారు |
| 3 | బాలశౌరి వల్లభనేని | నరసరావుపేట | కాంగ్రెస్ | 42 | 1,00,17,28,113 | 21,77,00,000 | 1,21,94,28,113 121 కోట్లు+ | ఇచ్చారు | ఓటమి/ ఓడారు |
| 4 | డా!! జి. వివేకానంద్ | పెద్దపల్లి | కాంగ్రెస్ | 51 | 23,99,68,026 | 48,95,41,656 | 72,95,09,682 72 కోట్లు+ | ఇచ్చారు | గెలుపు/ గెలిచారు |
| 5 | వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి | కడప | కాంగ్రెస్ | 36 | 50,74,85,537 | 22,06,66,121 | 72,81,51,658 72 కోట్లు+ | ఇచ్చారు | గెలుపు/ గెలిచారు |
| 19 | కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి | భోనగిరి | కాంగ్రెస్ | 41 | 4,09,60,373 | 15,38,03,244 | 19,47,63,617 19 కోట్లు+ | ఇచ్చారు | గెలుపు/ గెలిచారు |
| 20 | పి. వినయ్ కుమార్ | నిజామాబాద్ | ప్ర.రా.పా. | 51 | 10,02,08,377 | 8,30,00,001 | 18,32,08,378 18 కోట్లు+ | ఇచ్చారు | ఓటమి/ ఓడారు |

# సభ్యుల ఆస్థుల ఆధారిత విశ్లేషణ

2004 లోక్ సభతో పోలిస్తే, 2009 లోక్ సభలో కోటీశ్వరుల ప్రాతినిధ్యం 45 శాతం పెరిగింది. 42 మంది సభ్యులకు గాను, 2004 లో 22 మంది కోటీశ్వరులు కాగా, 2009 లో ఆ సంఖ్య 32 కి చేరింది. నిర్ఘాంతపరిచే అంశం ఏమిటంటే, పార్లమెంటు సభ్యుని సగటు ఆస్థి 2004 లో 511 లక్షలు కాగా, 2009 లో 1585 లక్షలు అయింది. మిష్పత్తి పరంగా చూస్తే, 2004 కి 2009 కి మధ్య అభ్యర్థుల సగటు ఆస్థి విలువ 210% పెరిగింది.

పట్టిక: 2004, 2009 లోక్ సభ – ఆస్థుల తులన

| | లోక్ సభ 2004 | లోక్ సభ 2009 | వృద్ధి | వృద్ధి శాతం |
|---|---|---|---|---|
| కోటీశ్వరుల సంఖ్య | 22 | 32 | 10 | 45% |
| పార్లమెంటు సభ్యుని సగటు ఆస్థి విలువ (లక్షల్లో) | 511 | 1585 | 1074 | 210% |



# ఆస్థులు – విజయావకాశాలు

ఆస్థులు గెలుపు గుర్రాలు? విశ్లేషణలో వెలుగు చూసిన వివరాలు. ఈ దిగువ ఉంచబడిన పట్టిక ప్రకారం ఇది నిజముగా నిర్ధారింపబడుతోంది. ఆస్థి ఎంత ఎక్కువ ఉంటే, అంతగా విజయావకాశాలు కనిపిస్తున్నాయి. 2009 ఎన్నికల్లో, 5 కోట్లకు పైగా ఆస్థులు ఉన్నట్టు వెల్లడించిన వారిలో 31 శాతం మంది గెలిచారు. అదే విధంగా, 10 లక్షలకన్నా తక్కువ ఆస్థి ఉన్నవారెవ్వరూ గెలిచిన దాఖలా లేదు. ఎన్నికల ఫలితాలు అభ్యర్థుల ధన బలం పరంగా ప్రభావితమయినట్టు స్పష్టంగా తెలుస్తోంది.

| ఆస్థుల విలువ | **విశ్లేషించబడిన అభ్యర్థులు** | **పార్లమెంటు సభ్యులు** | **పార్లమెంటు సభ్యుల శాతం** |
|---|---|---|---|
| అత్యధికం (> 5 కోట్లు ) | 54 | 17 | 31% |
| అధికం (50 లక్షలు - 5 కోట్లు) | 112 | 21 | 19% |
| మధ్యస్థం (10 లక్షలు - 50 లక్షలు) | 105 | 4 | 4% |
| అత్యల్పం (< 10 లక్షలు) | 263 | 0 | 0% |

# రాజకీయ పక్షాల వారీగా కోటీశ్వర సభ్యుల వివరాలు


82 శాతం కాంగ్రెస్ వారు, 100 శాతం తెరాస వారు కోటీశ్వరులు. ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులలో 78 శాతం మంది కోటీశ్వరులే.

| రాజకీయ పక్షం | విశ్లేషించబడిన అభ్యర్థులు | కోటీశ్వర అభ్యర్థులు | పార్లమెంటు సభ్యులు | కోటీశ్వర పార్లమెంటు సభ్యులు | కోటీశ్వర పార్లమెంటు సభ్యుల శాతం |
|---|---|---|---|---|---|
| కాంగ్రెస్ | 42 | 33 | 33 | 27 | 82% |
| తె.దే.పా. | 31 | 22 | 6 | 3 | 50% |
| తె.రా.స. | 9 | 7 | 2 | 2 | 100% |
| మొత్తము | 82 | 62 | 41 | 32 | 78% |

# ప్రధాన రాజకీయ పక్షాలలో ఒక సభ్యుని సగటు ఆస్థి

తెదేపా సభ్యుని సగటు ఆస్థి 29 కోట్లు కాగా, తెరాస సభ్యుని ఆస్థి 14 కోట్లు, కాంగ్రెస్ సభ్యుని ఆస్థి 13 కోట్లు.

| రాజకీయ పక్షం | విశ్లేషించబడిన అభ్యర్థులు | అభ్యర్థుల సగటు ఆస్థుల వివరాలు | పార్లమెంటు సభ్యులు | పార్లమెంటు సభ్యుల సగటు ఆస్థుల వివరాలు |
|---|---|---|---|---|
| కాంగ్రెస్ | 42 | రూ!!లు 16,75,44,511 ~ 16 కోట్లు+ | 33 | రూ!!లు 13,81,28,221 ~ 13 కోట్లు+ |
| తె.దే.పా. | 31 | రూ!!లు 12,36,62,700 ~ 12 కోట్లు+ | 6 | రూ!!లు 29,97,91,540 ~ 29 కోట్లు+ |
| తె.రా.స. | 9 | రూ!!లు 5,08,51,817 ~ 5 కోట్లు+ | 2 | రూ!!లు 14,68,68,163 ~ 14 కోట్లు+ |



అభ్యర్థులు, సభ్యులు - ఆస్తుల తులన


ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల (గెలిచిన వారు, స్వల్ప తేడాతో విజయం కోల్పోయిన వారు, ఓడిన వారు) సగటు ఆస్థి విలువ ఈ కింది పట్టికలో ఇవ్వబడినది. ఏ రకంగా విశ్లేషించినా, అర్థ బలం అపరాజిత్వానికి ఆలంబన అని అర్థమవుతోంది.

| | పార్లమెంటు సభ్యులు (స్థానము 1) | స్థానము 2 | స్థానము 3 | అభ్యర్థులు |
|---|---|---|---|---|
| సగటు ఆస్థి విలువ (లక్షల్లో) | 1585 | 1070 | 728 | 304 |

## నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఆస్థుల విలువ – విజయావకాశాలు

ధన బలం ఆధారంగా నియోజకవర్గాల్లో అభ్యర్థుల స్థానం, వారి విజాయావకాశాలని విశ్లేషించడం జరిగింది. వివరాలకు ఈ దిగువ పట్టిక చూడగలరు. 19 నుంచి 45 శాతం నియోజకవర్గాల్లో, అధికంగా ఆస్థి వెల్లడించిన అభ్యర్థులు విజయం సాధించారు. 19 శాతం నియోజకవర్గాల్లో, ఆస్థి పరంగా రెండవ స్థానంలో ఉన్న వారు గెలిచారు. వారు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగానే, తక్కువ ఆస్థులు ఉండే అభ్యర్థుల సంఖ్య, స్థానం నియోజకవర్గాల్లో గణనీయంగా తగ్గింది. ఈ సరళి అంగ బలం ఉన్న అభ్యర్థులకే అంతటా విజయం అని తెలియచేస్తోంది.

| ధనబలం ఆధారంగా నియోజకవర్గంలో స్థానము | పార్లమెంటు సభ్యుల సంఖ్య | పార్లమెంటు సభ్యుల శాతం |
|---|---|---|
| 1 | 19 | 45% |
| 2 | 8 | 19% |
| 3 | 7 | 17% |
| 4 | 4 | 10% |
| 5 | 1 | 2% |
| 6 | 1 | 2% |
| 7 | 1 | 2% |
| 8 | 1 | 2% |
| మొత్తము | 42 | 100% |


Number of Winner
Position
Total Winners
20
15
10
5
0
19
8
7
4
1
1
1
1
1
2
3
4
5
6
7
8

# కోటీశ్వరులైన సభ్యులు – పాన్ కార్డు సమర్పించని వారు

తామే సమర్పించిన అఫిడవిట్ లలో కోట్లకు పైగా ఆస్థులు వెల్లడించిన వారు కూడా పాన్ కార్డు వివరాలను పొందుపరచలేదు. అలాంటి వారు ఆంధ్రప్రదేశ్ లో ముచ్చటగా ముగ్గురు. వారి వివరాలు ఈ దిగువ పట్టిక చూడండి.

| వ. సం. | **పేరు** | **నియోజకవర్గం** | **రాజకీయ పక్షం** | చరాస్థులు (రూ!!లు) | స్థిరాస్థులు (రూ!!లు) | **ఆస్థుల విలువ (రూ!!లు)** | **పాన్ కార్డు** |
|---|---|---|---|---|---|---|---|
| 1 | మాగుంట శ్రీనివాసుల రెడ్డి | ఒంగోలు | కాంగ్రెస్ | 8,21,09,672 | 1,87,41,000 | 10,08,50,672 10 కోట్లు+ | ఇవ్వలేదు |
| 2 | డా!! మందా జగన్నాథ్ | నాగర్ కర్నూలు | కాంగ్రెస్ | 29,26,000 | 2,52,00,000 | 2,81,26,000 2 కోట్లు+ | ఇవ్వలేదు |
| 3 | పనబాక లక్ష్మి | బాపట్ల | కాంగ్రెస్ | 96,35,386 | 77,51,680 | 1,73,87,066 1 కోట్లు+ | ఇవ్వలేదు |

# పార్లమెంటు సభ్యులలో అత్యంత ధనవంతుల జాబితా

ఈ దిగువ పట్టికలో, ప్రకటించిన ఆస్థుల ఆధారంగా మొదటి 20 మంది సభ్యుల వివరాలు పొందుపరచబడినవి.

| వ. సం. | పేరు | నియోజకవర్గం | రాజకీయ పక్షం | వయసు | చరాస్థులు (రూ!!లు) | స్థిరాస్థులు (రూ!!లు) | ఆస్థుల విలువ (రూ!!లు) | పాస్ కార్డు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | నామా నాగేశ్వరరావు | ఖమ్మం | తె.దే.పా. | 50 | 1,41,28,66,278 | 32,46,41,855 | 1,73,75,08,133 173 కోట్లు+ | ఇచ్చారు |
| 2 | ఎల్. రాజగోపాల్ | విజయవాడ | కాంగ్రెస్ | 45 | 96,81,52,574 | 25,48,12,335 | 1,22,29,64,909 122 కోట్లు+ | ఇచ్చారు |
| 3 | డా!! జి. వివేకానంద్ | పెద్దపల్లి | కాంగ్రెస్ | 51 | 23,99,68,026 | 48,95,41,656 | 72,95,09,682 72 కోట్లు+ | ఇచ్చారు |
| 4 | వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి | కడప | కాంగ్రెస్ | 36 | 50,74,85,537 | 22,06,66,121 | 72,81,51,658 72 కోట్లు+ | ఇచ్చారు |
| 5 | ఎం. రాజమోహన్ రెడ్డి | నెల్లూరు | కాంగ్రెస్ | 59 | 10,54,79,996 | 25,79,82,700 | 36,34,62,696 36 కోట్లు+ | ఇచ్చారు |
| 6 | ఎం. విజయశాంతి | మెదక్ | తె.రా.స. | 43 | 10,66,905 | 27,00,00,000 | 27,10,66,905 27 కోట్లు+ | ఇచ్చారు |
| 7 | డి. పురంధరేశ్వరి | విశాఖపట్టణం | కాంగ్రెస్ | 49 | 10,34,31,261 | 9,92,08,000 | 20,26,39,261 20 కోట్లు+ | ఇచ్చారు |
| 8 | కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి | భోనగిరి | కాంగ్రెస్ | 41 | 4,09,60,373 | 15,38,03,244 | 19,47,63,617 19 కోట్లు+ | ఇచ్చారు |
| 9 | సాంబశివరావు రాయపాటి | గుంటూరు | కాంగ్రెస్ | 65 | 8,08,33,582 | 6,63,10,000 | 14,71,43,582 14 కోట్లు+ | ఇచ్చారు |
| 10 | కావూరి సాంబశివరావు | ఏలూరు | కాంగ్రెస్ | 66 | 10,40,24,111 | 1,87,09,000 | 12,27,33,111 12 కోట్లు+ | ఇచ్చారు |

| వ. సం. | పేరు | నియోజకవర్గం | రాజకీయ పక్షం | వయసు | చరాస్థులు (రూ!!లు) | స్థిరాస్థులు (రూ!!లు) | ఆస్థుల విలువ (రూ!!లు) | పాన్ కార్డు |
|---|---|---|---|---|---|---|---|---|
| 11 | మధు యాష్కీ గౌడ్ | నిజామాబాద్ | కాంగ్రెస్ | 50 | 5,60,61,792 | 6,30,46,546 | 11,91,08,338 11 కోట్లు+ | ఇచ్చారు |
| 12 | మాగుంట శ్రీనివాసుల రెడ్డి | ఒంగోలు | కాంగ్రెస్ | 55 | 8,21,09,672 | 1,87,41,000 | 10,08,50,672 10 కోట్లు+ | ఇవ్వలేదు |
| 13 | ఎస్.పి.వై. రెడ్డి | నంద్యాల | కాంగ్రెస్ | 59 | 6,95,21,000 | 2,33,50,000 | 9,28,71,000 9 కోట్లు+ | ఇచ్చారు |
| 14 | సబ్బం హరి | అనకాపల్లి | కాంగ్రెస్ | 55 | 20,32,286 | 8,30,00,000 | 8,50,32,286 8 కోట్లు+ | ఇచ్చారు |
| 15 | ఎం.ఎం. పళ్ళంరాజు | కాకినాడ | కాంగ్రెస్ | 46 | 1,37,33,882 | 5,18,56,000 | 6,55,89,882 6 కోట్లు+ | ఇచ్చారు |
| 16 | ఎస్. జైపాల్ రెడ్డి | చేవెళ్ళ | కాంగ్రెస్ | 67 | 12,00,333 | 5,49,50,000 | 5,61,50,333 5 కోట్లు+ | ఇచ్చారు |
| 17 | కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి | కర్నూలు | కాంగ్రెస్ | 57 | 1,44,19,195 | 3,93,00,000 | 5,37,19,195 5 కోట్లు+ | ఇచ్చారు |
| 18 | వి. కిషోర్ చంద్ర దేవ్ | అరకు | కాంగ్రెస్ | 62 | 2,04,00,000 | 1,70,10,000 | 3,74,10,000 3 కోట్లు+ | ఇచ్చారు |
| 19 | బాపిరాజు కనుమూరి | నరసాపురం | కాంగ్రెస్ | 61 | 65,77,013 | 2,39,97,000 | 3,05,74,013 3 కోట్లు+ | ఇచ్చారు |
| 20 | డా!! మందా జగన్నాథ్ | నాగర్ కర్నూలు | కాంగ్రెస్ | 57 | 29,26,000 | 2,52,00,000 | 2,81,26,000 2 కోట్లు+ | ఇవ్వలేదు |


# 2009 లోక్ సభ ఎన్నికలలో మహిళా ప్రాతినిధ్యం

లోక్ సభకు పోటీ చేసిన 569 మంది అభ్యర్థులలో, ఆడపడుచులు కేవలం 39 మంది మాత్రమే. ఆకాశం లో సగం అని చెప్పే ఆడవారికి అవకాశం అంది వచ్చింది 7 శాతమే.

ఈ 39 మందిలో కేవలం ఐదుగురు మాత్రమే విజయ బావుటా ఎగురవేయగలిగారు. పార్లమెంటు సభ్యులు కాగలిగారు. రాజకీయపక్షాల వారీగా, స్త్రీ,పురుష అభ్యర్థులు, సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు, ఈ దిగువ పట్టికలో ఇవ్వబడినవి.

| | కాంగ్రెస్ | భాజపా | తె.దే.పా. | తె.రా.స. | స్వతంత్రులు | ఇతరులు | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| మహిళలు | | | | | | | |
| అభ్యర్థులు | 5 | 2 | 2 | 1 | 10 | 19 | **39** |
| పార్లమెంటు సభ్యులు | 4 | 0 | 0 | 1 | 0 | 0 | **5** |
| మహిళా అభ్యర్థుల శాతం | 12% | 5% | 6% | 11% | 4% | 9% | **7%** |
| మహిళా పార్లమెంటు సభ్యుల శాతం | 12% | 0% | 0% | 50% | 0% | 0% | **12%** |
| పురుషులు | | | | | | | |
| అభ్యర్థులు | 37 | 39 | 29 | 8 | 213 | 204 | 530 |
| పార్లమెంటు సభ్యులు | 29 | 0 | 6 | 1 | 0 | 1 | 37 |
| పురుష అభ్యర్థుల శాతం | 88% | 95% | 94% | 89% | 96% | 91% | 93% |
| పురుష పార్లమెంటు సభ్యుల శాతం | 88% | 0% | 100% | 50% | 0% | 100% | 88% |
| **మొత్తము** | | | | | | | |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అభ్యర్థులు | 42 | 41 | 31 | 9 | 223 | 223 | 569 |
| పార్లమెంటు సభ్యులు | 33 | 0 | 6 | 2 | 0 | 1 | 42 |



**2009 లోక్ సభ - ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల క్రిమినల్ కేసుల వివరాలు**